విశాలాంధ్ర గోదావరి జిల్లా

ఏలూరు, పశ్చిమగోదావరి

దోమలు మానవాళికి పెనుముప్పు

విశాలాంధ్ర-ఏలూరు: దోమల నిర్మూలనలో ప్రజలు భాగస్వామి కావాలని దోమలు మానవాళికి పెనుముప్పుగా పరిణమించిందని ఏలూరు జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ డి. ఆశా సూచించారు. ఫ్రైడే ఫ్రైడే కార్యక్రమంలో భాగంగా ఏలూరు అర్బన్ హెల్త్ సెంటర్ పవర్ పేట,

పవర్ పేట సచివాలయం పరిధిలో మేదరవీధి ప్రాంతంలో ప్రజలకు అవగాహన కల్పిస్తూ దోమకాటు చాలా ప్రమాదకరమని దోమ కుట్టడం వల్ల డెంగు మలేరియా చికెన్ గునియా వంటి ప్రాణాంతక వ్యాధులు మనకు సంభవిస్తాయని తెలిపారు. దోమల నిర్మూలన ఆవశ్యకత ఎంతైనా ఉందని దీనికి పరిసర పరిశుభ్రత ఆచరించడమే ఉత్తమమని సూచించారు. డెంగు మలేరియా కారక దోమలు మన గృహాల్లో, గృహ బయట ఉండే మంచినీళ్ల తొట్లు డ్రమ్ములు పూల కుండీలు ఫ్లవర్ వాజ్లు రుబ్బురోలు ఫ్రిడ్జ్ వెనుక బాక్స్ ఎయిర్ కూలర్స్ పాత టైర్లు వాడేసిన కొబ్బరిబొండాలు ప్లాస్టిక్ వస్తువులు మొదలుగు నీటి నిల్వ ప్రాంతంలో ఆవాసాలు ఏర్పరచుకుంటాయని తెలిపారు. ప్రజలు వారానికి ఒకసారి నీటి నిల్వ ప్రాంతాలను పరిశుభ్రపరుచుకుని ఆరబెట్టుకోవాలని, వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త తీసుకోవాలన్నారు. అనంతరం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో యు పి హెచ్ సి వైద్యాధికారి డాక్టర్ ప్రత్యూష, అసిస్టెంట్ మలేరియా అధికారి గోవిందరావు ఎం పి హెచ్ ఓ రవికుమార్, బసవరాజు హెల్త్ అసిస్టెంట్స్ శ్రీనివాస్, ఎ ఎన్ ఎం ఎస్.విమల గౌతమి ,రోజా జ్యోతి, ఆశాలు లూదియా, వరలక్ష్మి, ఎస్తేరు, విజయ, అరుణ వలంటీర్లు పాల్గొన్నారు.

దారిని ఆక్రమించాడని రైతుల ఆందోళన

విశాలాంధ్ర-ఆకివీడు : మండలంలోని కుప్పనపూడి గ్రామంలో పొలాలకు వెళ్లే దారిలో ఒక వ్యక్తి స్తంభాలు పాతడంతో దిగువనున్న రైతులు ఆందోళన చేపట్టారు.అజ్జమూరు ఛానల్ నుండి కుప్పనపూడి పంచాయతీ తోలేరు గుంట వరకు దిగువ పొలాల్లోకి వెళ్లే దారిని కుప్పనపూడి గ్రామానికి చెందిన ఓ

వ్యక్తి రాళ్ల తో ఆక్రమించాడు. తమ పొలాల్లో కి, చెరువుల వద్దకు వెళ్లడానికి ఇబ్బంది పెడుతున్నాడని శుక్రవారం కుప్పనపూడి గ్రామానికి చెందిన దిగువ రైతులు పుంత కు వెళ్లే దారిలో నిరసనగా బైఠాయించి అధికారులు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ. చెరువులకు మేత తీసుకెళ్లడానికి, పొలాల్లో ధాన్యం తోలడానికి చాలా ఇబ్బంది పడుతున్నామని వాపోయారు. అనంతరం తహసిల్దార్ కార్యాలయం వద్ద నిరసన వ్యక్తం చేసి డిప్యూటీ తహసీల్దారు కు వినతి పత్రం అందజేశారు. ఈ నిరసనలో రైతులు జక్కా శ్రీను, ఆవుల యేసు, మాదు తాతయ్య, మాదు బాల ప్రసాద్, వంగా కిట్టయ్య, నంద్యాల పాండురంగారావు, నంద్యాల చల్లారావు, చింతా దాసు, బోయిన రాఘవులు తదితరులు పాల్గొన్నారు.

జనసేన జెండా ఎగరవేయాలి

విశాలాంధ్ర - గణపవరం: ఉంగుటూరు నియోజకవర్గం లో జనసేన జెండా ఎగరవెయ్యాలని దీనికి ప్రజలందరూ జనసేన పార్టీ గెలిపించాలని ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు అన్నారు. గణపవరం శ్రీ కన్యకా పరమేశ్వరి

వర్తక సంఘ భవనంలో నూతనంగా జనసేన పార్టీలోకి చేరిక కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. మాజీ మండల పరిషత్ ఉపాధ్యక్షుడు, సీనియర్ నాయకుడు తోట శీను జనసేన పార్టీలో చేరడం వలన పార్టీ మరింత బలపడుతుందని గోవిందరావు అన్నారు. తోట శ్రీనుతో పాటు మరో 60 మందికి పార్టీ కండువాలు కప్పి ఆహ్వానించారు. ఉంగుటూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్‌చార్జి పత్సమట్ల ధర్మరాజు మాట్లాడుతూ గ్రామాల్లో ప్రతి ఇంటికి తిరిగి పవన్ కళ్యాణ్ ఆశయాలను ప్రజలకు వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో కనకరాజు సూరి, తోట పవన్, నిమ్మల దొరబాబు, ఎస్. అయ్యప్ప, నిమ్మల మౌనిక, అంబటి మాధవి, తదితరులు పాల్గొన్నారు.

చీకటి జీఓ రద్దు ప్రజా విజయం

విశాలాంధ్ర -కైకలూరు : రాజ్యాంగం ద్వారా సంక్రమించిన హక్కులను కాలరాస్తూ బ్రిటిష్ కాలం నాటి చీకటి చట్టాలను తీసుకొచ్చి ప్రజల పక్షాన పోరాడుతున్న ప్రతిపక్షాల గొంతు నొక్కడానికి చీకటి జీవో 1 ద్వారా ప్రభుత్వం పై ఉన్న వ్యతిరేకత బయటపడకుండా తనను తాను కాపాడుకోవడానికి చేసిన ప్రయత్నం విఫలమైంది. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం చీకటి జీవో 1 రద్దు చేస్తూ

ఇచ్చిన తీర్పు ఇది ప్రజా విజయం అని అన్నారు. ఈ నేపథ్యంలో రాష్ట్ర తెలుగుదేశం పార్టీ ఆదేశానుసారం కైకలూరు నియోజకవర్గంలోని కైకలూరులో కోరుకొల్లు సెంటర్లో నందమూరి తారకరామారావు విగ్రహం వద్ద విజయోత్సవ సంబరాలు జరిపారు.ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వానికి రైతు గోడు పట్టదా

విశాలాంధ్ర- కొయ్యలగూడెం : ఆంధ్ర రాష్ట్రాన్ని పరిపాలిస్తున్న వైఎస్ఆర్ ప్రభుత్వానికి రైతు గోడు పట్టదా అని పోలవరం నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ మాజీ ఎమ్మెల్యే మొడియం శ్రీనివాసరావు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి ,తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పశ్చిమగోదావరి జిల్లా ఇరగవరం నుండి తణుకు వరకు

జరుగుతున్న " రైతు పోరు బాట" పాదయాత్ర కు మొడియం శ్రీనివాసరావు హాజరయ్యారు. నారా చంద్రబాబు నాయుడు తో కలిసి శ్రీనివాసరావు పాదయాత్రను కొనసాగించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా నష్టపోయిన రైతులకు, ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి న్యాయం చేయాలని, రైతులకు అధిక ప్రాధాన్యత ఇస్తున్నామని రాష్ట్ర ప్రభుత్వం కల్లబొల్లి మాటలు చెప్పి రైతులను మోసం చేస్తున్నదన్నారు.

విద్యుత్ లైన్ల పనులు పరిశీలన

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలం చేబ్రోలు గ్రామం లో మెహర్జి కాలనీ లో విద్యుత్ లైన్లు పనులను శుక్రవారం సొసైటీ చైర్మన్ ఎలిశెట్టి పాపా రావు బాబ్జి పరిశీలించారు. ఉంగుటూరు ఎమ్మెల్యే పుప్పాల వాసు బాబు కృషితో ఆ కాలనీలో వీధి దీపాలు, హౌస్ కరెంట్ కోసం విద్యుత్తు లైన్లు పనులు చురుగ్గా

జరుగుతున్నాయి. కార్యక్రమంలో సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ నాగబాబు, కళ్యాణి , తదితరులు పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాలు ఇవ్వాలి

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర - బుట్టాయిగూడెం : పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలోని సొసైటీ కళ్యాణమండపంలో సీపీఐ మండల కార్యదర్శి సోదెం వెంకటేశ్వరరావు అధ్యక్షతన మండల కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ ఏళ్ల తరబడి గిరిజనులు సాగు చేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం కోసం సర్వం త్యాగం చేసిన నిర్వాసితులకు తక్షణం నష్టపరి హారం చెల్లించాలని డిమాండ్ చేశారు. నిర్వాసి తులు అనేక సమస్యలతో

కొట్టుమిట్టాడుతున్నారని కొన్నిచోట్ల కనీసం స్మశాన వాటికలు కూడా లేక ఎవరైనా చనిపోయిన సమయంలో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం తక్షణం స్పందించి నిర్వాసితుల సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలన్నారు. గిరిజన ప్రాంతాలలో రహదారులన్నీ అస్తవ్యస్తంగా మారాయన్నారు. పెద్ద పెద్ద గుంతలు ఏర్పడి వర్షాలు పడినప్పుడు చెరువులను తలపిస్తున్నాయని ఎద్దేవా చేశారు. తక్షణం రహదారులు మరమ్మతులు నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబి స్తున్న ప్రజావ్యతిరేక విధానాలతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నా రన్నారు. ఆకాశాన్నంటిన నిత్యావసర ధరలు సామాన్యులకు చుక్కలు చూపిస్తున్నాయని, వాటిని నియంత్రించడంలో మోదీ, జగన్ పూర్తిగా విఫలమయ్యారని ఆయన విమర్శించారు. ఈ కార్యక్రమంలో గిరిజన సమైక్య జిల్లా కార్యదర్శి కారం దారయ్య, జంగారెడ్డిగూడెం సీపీఐ మండల కార్యదర్శి జె వి. రమణ రాజు, వేలేరుపాడు మండల కార్యదర్శి బాడిస రాము, జిల్లా కౌన్సిల్ సభ్యులు పి. బాలకృష్ణ, చోడేం గంగరాజు, కొమరం మల్లేష్, పాములేటి వీరపరెడ్డి, కుంజా గంగాదేవి, సరియం పోసమ్మ, కారం చంద్రమ్మ, ఎం. మహాలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

రైతులకు న్యాయం చేయాలి

సీపీఐ పశ్చిమగోదావరి జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు

విశాలాంధ్ర-భీమవరం: అకాల వర్షాలతో పంట నష్టపోయిన రైతులకు న్యాయం చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, సిపిఐ ఆధ్వర్యంలో శుక్రవారం చేపట్టిన ముఖ్యమంత్రి కార్యాలయం ముట్టడి కార్యక్ర మంలో మంగళ గిరి సీపీఐ కార్యాలయం వద్ద సీపీఐ, రైతు సంఘాల నాయకులను అరెస్టు చేసి దుగ్గిరాల

పోలీసు స్టేషన్ కు తరలించారు. సీపీఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి ముప్పాళ్ళ నాగేశ్వరరావు, రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెవివి ప్రసాద్, కౌలు రైతు సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.జమలయ్యలతో పాటు పశ్చిమగోదావరి జిల్లా నుంచి సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావులను పోలీసులు అదుపులోకి తీసుకొని దుగ్గిరాల పోలీస్ స్టేషన్ కి తరలించారు. ఈ సందర్భంగా కోనాల భీమారావు మాట్లాడుతూ అక్రమ అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇటీవల కురిసిన వర్షాలకు పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలన్నారు. రాష్ట్రంలో అకాల వర్షాలకు లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయన్నారు. చేతికొచ్చిన పంట పూర్తిగా దెబ్బతినడంతో రైతులు తీవ్రంగా నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు.రైతులు ఆందోళనతో వున్నా ప్రభుత్వం స్పందించడం లేదని తడిసిన ధాన్యం మొత్తం ప్రభుత్వం కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.నష్టపోయిన రైతులకు తక్షణమే పంట నష్ట పరిహారం అందించాలన్నారు. అరెస్ట్ అయిన వారిలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కలిశెట్టి వెంకటరావు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఎం సీతారాం ప్రసాద్, పార్టీ నాయకులు పున్నాని వెంకట అప్పారావు, కర్రి సూరిబాబు, పడాల శ్రీనివాస్, జగ్గా నరసింహారాజు ఉన్నారు.

చలో విజయవాడ వెళ్లకుండా ముందస్తు నోటీసులు

విశాలాంధ్ర -పెంటపాడు : రైతంగ సమస్యలపై చలో విజయవాడ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం ఆధ్వర్యంలో ఈనెల 12 న పిలుపునిచ్చారు. దానిలో భాగంగా విజయవాడ వెళ్లకుండా పోలీసులు సీపీఐ పెంటపాడు మండల కార్యదర్శి కళింగ లక్ష్మణరావు నోటీసు ఇచ్చారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అకాల వర్షాల కారణంగా రైతులు పండించిన పంటలు ప్రభుత్వం ముందస్తు ప్రణాళికతో చర్యలు తీసు కోలేకపోవడం వలన చేతికి వచ్చిన పంటకు గిట్టుబాటు ధర లేక, తడిసిన ధాన్యాన్ని ఏమి చెయ్యాలో తెలియక రైతాంగం ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఈ సమస్యను పరిష్కరించకుండా రైతులను, రైతు నాయకులను, ప్రజా సంఘ నాయకులను అరెస్టులు చేయడం సరైన పద్ధతి కాదని లక్ష్మణరావు అన్నారు. ప్రజా సమస్యలు పరిష్కరించాలే తప్ప పోలీస్ వ్యవస్థను ఉపయోగించి ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేస్తున్నారని ఆయన విమర్శించారు.

తాడేపల్లిగూడెంలో : అకాల వర్షాల కారణంగా నష్ట పోయిన రైతులను అదుకోవాలని సిపిఐ , ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం, ఆంధ్ర ప్రదేశ్ కౌలు రైతు సంఘం చలో విజయవాడలో సీఎం ఆఫీస్ ముట్టడికి పిలుపునిచ్చిన నేపథ్యంలో తాడేపల్లిగూడెం లో జన సమీకరణ చేసి రాత్రి 10 గంటలకు ఇంటికి

రాగా తాడేపల్లిగూడెం సీపీఐ పట్టణ కార్యదర్శి మండల నాగేశ్వర రావు , సిపిఐ టౌన్ కౌన్సిల్ సభ్యులు తాడికొండ గంగా భవానికి పోలీసులు నోటీసులిచ్చి హౌస్ అరెస్ట్ చేసారు.

పార్టీ బలోపేతానికి కృషి

విశాలాంధ్ర - పాలకొల్లు : ఇరగవరం నుండి తణుకు వరకు సాగిన చంద్రబాబునాయుడు పర్యటనలో శుక్రవారం మాజీ ఎమ్మెల్సీ అంగర రామ్మోహన్ టిడిపి అధినేతతో కలిసి పాదయాత్ర చేశారు. నియోజక వర్గంలోని రాజకీయ పరిస్థితులను అధినేత

చంద్రబాబు నాయుడు ముందు ఉంచారు. 12 సంవత్స రాలు తనకు శాసన మండలి సభ్యుడిగా ఉండే అవకాశం ఇచ్చిన మీకు, జన్మ జన్మలకు కృతజ్ఞతతో ఉంటానని అంగర, చంద్రబాబుతో అన్నారు. రాబోయే కాలంలో తనకు ఎలాంటి బాధ్యతలు అప్పజెప్పినా నిర్వహించేందుకు సిద్ధంగా ఉన్నామని, అనుక్షణం పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావడమే ధ్యేయంగా పనిచేస్తానని మాజీ ఎమ్మెల్సీ స్పష్టం చేశారు.

ఆర్బీకేల్లో అర్హుల జాబితాలు ఉంచాలి

విశాలాంధ్ర-మండవల్లి: రైతు భరోసా సాయానికి అర్హులైన రైతుల వివరాలతో కూడిన జాబితాలను రైతు భరోసా కేంద్రాల్లో ప్రదర్శించాలని మండవల్లి వ్యవసాయశాఖ

సహాయసంచాలకురాలు జి.వెంకటమణి అన్నారు. మండలవ్యవసాయశాఖ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ సలహా మండలి సమావేశం జరిగింది. సమావేశంలో ఏడిఎ మాట్లాడుతూ పచ్చిరొట్ట పైర్లు కావాల్సిన రైతులు ముందుగానే తెలియచేస్తే సకాలంలో అందిస్తామన్నారు. ఖరీఫ్ సీజన్ ఆరంభం కానున్నందున వివిఎలకు శాఖా పరమైన పలు సూచనలను ఏడిఎ వెంకటమణి వివరించారు. కిసాన్‌డ్రోన్లు సబ్సిడీపై ఇవ్వనున్నట్లు తెలిపారు. ఆసక్తి గల రైతులు వివిఎలకు సమాచారం ఇవ్వాలని ఏవో షేక్‌జరీనా సూచించారు. కార్యమంలో వ్యవసాయ సలహామండలి సభ్యులు,వివిఎలు పాల్గొన్నారు.

జీవో నం.1 పై హైకోర్టు తీర్పు జగన్‌కు చెంపపెట్టు

విశాలాంధ్ర-ఏలూరు: చీకటి జీవో నం.1 పై ఎపి హైకోర్టులో ధర్మాసనం ఇచ్చిన తీర్పు ముఖ్యమంత్రి జగన్ కు చెంప పెట్టు లాంటిదని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య శుక్రవారం ఒక ప్రకటనలో వ్యాఖ్యానించారు. రాష్ట్రంలో రహదారులు పై, సభలు సమావేశాలపై ఆంక్షలు విధిస్తూ ప్రభుత్వం తీసుకొచ్చిన చీకటి జీవో నం.1 ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ ప్రశాంత్ కుమార్, జస్టిస్ డి వి ఎస్ ఎస్ సోమయాజులతో కూడిన ధర్మాసనం తీర్పు వెలువరించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే రామకృష్ణ దాఖలు చేసిన పిటిషన్‌పై గత జనవరిలో వాదనలు జరిగాయి. జనవరి చివరి వారంలో ధర్మాసనం విచారణ జరిపింది. ఏపీ హైకోర్టు తీర్పు ప్రతిపక్షాల విజయం అని కృష్ణ చైతన్య పేర్కొన్నారు. ఇకనైనా రాష్ట్ర ప్రభుత్వం జ్ఞానోదయం కలిగి ప్రతిపక్షాల ఉద్యమాలను అణిచివేయడం మానుకోవాలని సూచించారు.

కొల్లేరు సమస్యలపై ప్రభుత్వం స్పందించాలి

విశాలాంధ్ర -కైకలూరు : రైతులు, కొల్లేరు ప్రాంతంలో ప్రజలు ఎదుర్కొంటున్న పలు సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లాలని ఏలూరు పార్లమెంటు సభ్యుడు కోటగిరి శ్రీధర్ సమక్షంలో సీఎం క్యాంప్ కార్యాలయం లో ఎంపీ మీదున్ రెడ్డి కి వినతి పత్రం ఎమ్మెల్సీ జయ మంగళ వెంకటరమణ అందించారు.ఈ సందర్భంగా జయమంగళ వెంకట రమణ మాట్లాడుతూ అప్పటి ప్రభుత్వంలో కొల్లేరు లో రైతులు

నుండి స్వాధీనం అనుభవంలో ఉన్న భూములకు హక్కు కల్పించే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.సుప్రీంకోర్టు నిబంధనకు లోబడి కొల్లేరు ప్రాంతంలో గ్రామాలలో మంచినీటి చెరువులు, పశువులు త్రాగుటకు చెరువులు ఏర్పాటు చేసుకొనుటకు అవకాశం కల్పించవలసిందిగా కోరారు. సుప్రీంకోర్టు నిబంధనలకు లోబడి వచ్చే వర్షాకాలం లోపల గ్రామాలలో స్వాధీనం చేసుకోవాల్సిన భూమి కంటే ఎక్కువ భూమిని స్వాధీనం చేసుకున్నారు. ఆ భూములకు పట్టాలు మంజూరు చేసే విధంగా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని కోరారు.వచ్చే వారంలో ఫారెస్ట్ అధికారులతో సమావేశం ఏర్పాటు చేయవలసిందిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఏలూరు పార్లమెంటు సభ్యులు కోటగిరి శ్రీధర్ పాల్గొన్నారు.

తెలుగు భాష అనంతం

విశాలాంధ్ర -భీమవరం: తెలుగు భాష అనంతమైనదని తేట తెల్లం భాషని విశ్రాంత తెలుగు అధ్యాపకులు దొంతాభక్తుని రామనాగేశ్వర రావు అన్నారు. శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న వేసవి శిక్షణా తరగతుల్లో ఆయన శుక్రవారం తెలుగు భాష ప్రాధాన్యతను వివరించారు. ఈ

సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు భాషలో ఎన్నో అంశాలున్నాయని చాటువులు, పద్యాలు, గద్యలు, కావ్యాలు, శతకాలు, నాటకాలు వేటికవే ప్రత్యేకతను సంతరించుకున్నాయన్నారు. తెలుగు పద్య శతకాలు, యుగాంతం వరకు నిలుస్తాయన్నారు. శిక్షణా తరగతుల్లో భాగంగా నీతి కథలు, పుస్తక పఠనం, ఆటలు, యోగ, నృత్యంపై విద్యార్థులను తరగతులు నిర్వహించారు. ఆయా కార్యక్రమాల్లో గ్రంథాలయాధికారి ఎస్.వెంకటేశ్వరరావు, రీడర్స్ ఫోరం కన్వీనర్ రంగసాయి, చదువరుల సంఘం అధ్యక్షులు అరసవల్లి సుబ్రహ్మణ్యం, ఎస్.లక్ష్మి, జి.శ్యామ్, కె.పద్మ, కలిగొట్ల గోపాల శర్మ ,విద్యార్థులు పాల్గొన్నారు.

గ్రామంలో పారిశుధ్య పనులు

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో శుక్రవారం రోడ్లను శుభ్రం చేసి చెత్తాచెదారాలు తొలగించి డంపింగ్ యార్డుకు తరలించారు. గ్రామంలో సంత మార్కెట్

రోడ్లు, రైతు భరోసా కేంద్రం వద్ద, తహసీల్దార్ కార్యాలయం పక్కన ఉన్న అంగన్వాడీ కేంద్రం వద్ద తుడిపించి చెత్త పోగులను తొలగించారు. గ్రామంలో సూపర్ శానిటేషన్ చేశారు. గ్రామ పంచాయతీ కార్యదర్శి కాకర్ల వెంకట గిరిధర్, సర్పంచ్ బందారు సింధు మధుబాబు దగ్గర ఉండి పర్యవేక్షించారు.

ఫ్యామిలీ ఫిజీషియన్ ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం మండలం కాశిపాడు లో వై యస్ ఆర్ విలేజ్ క్లినిక్‌లో ఫ్యామిలీ ఫిజిషియన్ కాన్సెప్ట్ 104 కార్యక్రమం శుక్రవారం పిప్పర పి.హెచ్.సి వైద్యాధికారిణి కె.ప్రియాంక నిర్వహించారు. ఈ క్లినిక్ ద్వారా 8మంది గర్భిణీ స్త్రీలను, ముగ్గురు బాలింతలను, కిశోర్ బాలికలను

సుగర్, బి.పి వ్యాధి గ్రస్తులను అంగన్‌వాడీ కేంద్రంలో పిల్లలను బెడ్ రిడెన్ వ్యాధి గ్రస్తులను, సాధారణ వ్యాధి గ్రస్తులను పరీక్షించి మందులు ఉచితంగా అందజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ ప్రియాంకా మాట్లాడుతూ ప్రతి ప్రతి గ్రామంలో జరిగే ఫ్యామిలీ ఫిజిషియను కార్య క్రమంలో మీకు అతి దగ్గరలో వున్న వైద్యులు మీ గ్రామంలో ఉండే ఎం ఎల్ హెచ్ పి, ఏ ఎన్ ఎం లు ద్వారా వైద్య సేవలు పొంది ఆరోగ్య వంతమైన జీవితం పొందాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకుడు నామాల రాజు,డేటా ఆపరేటర్ జి. వసంత, రమ్య, శివ కుమారి, ఆశ కార్య కర్తలు వర లక్ష్మీ, కృష్ణ కుమారి,వాలంటీర్లు యం.దుర్గ భవాని,కోట జానికి, పైలెట్ సోలోమన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నర్సుల సేవలు నిరుపమానం

విశాలాంధ్ర-మండవల్లి: దేవుని రూపంలో ఉన్న మానవతామూర్తులు నర్సులని మండవల్లి సర్పంచ్ మెండా జాన్సి అన్నారు. ప్రపంచ నర్సుల దినోత్సవం సందర్భంగా మండవల్లి పిహెచ్‌సిలో శుక్రవారం జరిగిన కార్యక్రమంలో సర్పంచ్ నర్సుల సేవలను కొనియాడారు. కరోనా సమయంలో ఆరోగ్యసిబ్బంది అందించిన సేవలు మరువలేనివని పేర్కొన్నారు.పిహెచ్‌సి స్టాఫ్‌నర్సులు ఎం.ఏసుకుమారి, పి.నజీనలను సన్మానించారు. వైద్యులు ఎం.అనీల, జి.సుమ పిహెచ్‌సి సిబ్బంది తో పాటు వైసీపీ నేత మెండా సురేష్ పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో నలుగురికి గాయాలు

విశాలాంధ్ర-ఉంగుటూరు : ఉంగుటూరు మండలం కైకరం జాతీయ రహదారి వద్ద వద్ద శుక్రవారం తెల్లవారుజామున పెళ్లి కారు ప్రమాదానికి గురైంది. ఓ కుటుంబం వివాహానికి వెళ్లి తిరిగి వస్తుండగా రాంగ్ రూట్‌లో

వస్తున్న ట్రాక్టర్ ఢీకొంది. ఈ ప్రమాదంలో కారులో ఉన్న నలుగురికి స్వల్ప గాయాలయ్యాయి. హైవే సేఫ్టీ సిబ్బంది, పోలీసులు కారును, ట్రాక్టర్‌ను పక్కకు తీసి ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. గాయపడిన వారికి హైవే అంబులెన్స్‌లో ప్రథమ చికిత్స చేసి తాడేపల్లిగూడెం ఆసుపత్రికి తరలించారు.

పరిసరాల పరిశుభ్రత పై ప్రజలకు అవగాహన

విశాలాంధ్ర-ఉంగుటూరు: జ్వరాల పట్ల ప్రజలు ఎటువంటి ఆందోళన అపోహలు వద్దని అవగాహనతో వ్యవహరించి అప్రమత్తంగా ఉండాలని మలేరియా సబ్ యూనిట్ అధికారి వైవీ లక్ష్మణరావు అన్నారు. ఉంగుటూరు మండలం బొమ్మిడిలో శు

క్రవారం పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పిస్తూ ర్యాలీ, సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా క్షేత్ర స్థాయిలో పర్యటించిన మలేరియా సబ్ యూనిట్ అధికారి లక్ష్మణరావు మాట్లాడుతూ, ప్రజారోగ్య పరిరక్షణ కోసం ప్రజల్లో అవగాహన కలిగించేందుకు వైద్య ఉద్యో గులు నిరంతరాయంగా పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నామన్నారు. ప్రధానంగా పరిసరాల పరిశుభ్రతపై ప్రజలకు అవగాహన కలిగించడం జరుగుతుందన్నారు. పోతవరంలో ఫీవర్ సర్వే, డ్రై డే ఫ్రై డే కార్యక్రమాలను సబ్ యూనిట్ అధికారి పర్యవేక్షణలోని ప్రత్యేక బృందం పరిశీలన చేస్తూ, దోమలద్వారా వచ్చే వ్యాధులపై ప్రజలతో మమేకమై అవగాహన కార్యమాలను నిర్వహించారు. దోమలు పుట్టకుండా ప్రజలు తీసుకోవలసిన చర్యలపై పలు సూచనలు చేస్తూ, పరిసరా లలో నీరు నిల్వ లేకుండా చర్యలు తీసుకోవా లన్నారు. డబ్బాలు, టైర్లు,కొబ్బరి బొండాలు, పనికిరాని చెత్తా చెదారాలు లేకుండా చూసుకోవాలన్నారు. గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలను నిర్వ హించిన వైద్య ఉద్యోగుల బృందం ప్రజలతో కలిసి అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణ అధికారి కే.శ్రీనివాసరావు గ్రామ ఆరోగ్య కార్యకర్తలు ప్రశాంతి, ఆరోగ్య సహాయకులు శ్రీనివాసరాజు, ఎం.ఎల్.హెచ్.పిలు విజయలక్ష్మి, ఆశా కార్యకర్తలు, వలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

నేడు పలు ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలుపుదల

విశాలాంధ్ర-మండవల్లి: పుట్లచెరువు సబ్‌స్టేషన్ మరమ్మతుల కారణంగా శనివారం ఉదయం 7 గంటలనుండి 10.30 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని ఏఈ జి.రామకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. మండవల్లి,పెరికెగూడెం, కొర్లపాడు, లింగాల, కానుకొల్లు, పుట్లచెరువు, మోదుగుమూడి, పసలపూడి, సుబ్బారావు పేట గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నామని, వినియోగదారులు గమనించాలని ఏఈ కోరారు.

చిన్ననాటి నుండే పొదుపును అలవర్చుకోవాలి

విశాలాంధ్ర-మండవల్లి: బాల్యం నుండే పొదుపు చేయటం అలవర్చుకోవాలని చిన్నారులకు సూచించారు మండవల్లి ఇండియన్‌బ్యాంకు మేనేజరు. బి.దుర్గారావు. మండల కేంద్రంలోని గ్రంథాలయంలో జరుగుతున్న వేసవి శిక్షణా తరగతుల్లో భాగంగా బాలలకు పొదుపుపై

అవగాహన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా మేనేజరు దుర్గారావు మాట్లాడుతూ రూపాయి రూపాయి కూడబెట్టడం నేర్చుకోవాలని పిల్లలకు ఇంట్లో పెద్దవారు, బంధువులు ఇచ్చే నగదును వృథా ఖర్చు చేయకుండా కిడ్డీ బ్యాంకుల్లో దాచుకోవాలని తెలిపారు. నేటి పొదుపు రేపటిభవితకు పునాది అన్నారు. కార్యక్రమంలో గ్రంథ పాలకురాలు షేక్‌పర్వీన్, ఐక్యవేదిక నాయకులు ఎల్ఎస్ భాస్కరరావు, తెంటు అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

మలేరియా, డెంగీ బారిన పడవద్దు

విశాలాంధ్ర - గణపవరం: గణపవరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని అన్ని సచివా లయాల్లో ఫ్రైడే డ్రైడే కార్యక్రమం శుక్రవారం నిర్వ హించారు. వైద్యాధికారులు డాక్టర్ పి హెచ్ ఆర్ సంతోష్ నాయుడు, డాక్టర్

పి. కిరణ్మయి మాట్లాడుతూ ప్రతి శుక్రవారం ప్రతి ఇంటి ప్రక్కల తడిగా లేకుండా పొడిగా ఉంచాలని దీని వలన దోమలు పుట్టకుండా ఉంటాయని తెలిపారు. ప్లాస్టిక్ డబ్బాలు, కొబ్బరి చిప్పలు, టైర్లలో నీరు ఉండకుండా చూడాలని అన్నారు. ఆరోగ్య, ఆశా కార్యకర్తలు సిబ్బంది పాల్గొని ఇంటింటా సర్వే చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిహెచ్‌ఓ జె. విల్సన్ బాబు, ఎస్. దివ్య జ్యోతి, లక్ష్మీకాంతం, హెల్త్ అసిస్టెంట్ బి. రవికుమార్, సచివాలయ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ప్రజారోగ్య రక్షణలో నర్సుల పాత్ర అభినందనీయం

విశాలాంధ్ర -కైకలూరు : ప్రజల ఆరోగ్యరక్షణలో నర్సుల పాత్ర అభినందనీయమని కొల్లేటికోట పిహెచ్‌సి డాక్టర్ బి. శంకర్ అన్నారు. అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో నర్సులను, ఏఎన్ఎం లను సత్కరించి అభినందించారు. ఈ సందర్భంగా డాక్టర్ శంకర్ మాట్లాడుతూ వైద్యరంగంలో

కీలకమైన నర్సు వృత్తికి గౌరవాన్ని, హుందాతనాన్ని తీసుకొచ్చిన ఫ్లోరెన్స్ నైటింగేల్ పుట్టినరోజు సందర్భంగా అంతర్జాతీయ నర్సుల దినోత్సవంగా జరుపుకుంటారని అన్నారు.వృతిలో అందరు సమానమే అని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బలె వెంకట రమణ, సముద్రుడు,హాస్పటల్ సిబ్బంది,ఏ ఎన్ ఎం, స్టాఫ్ నర్స్,గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఆధ్వర్యంలో తాగునీరు సరఫరా

విశాలాంధ్ర - నిడమర్రు: నిడమర్రు మండలం క్రొవ్విడి గ్రామ ప్రజలు త్రాగునీరు సమస్యతో ఇబ్బంది పడుతున్నారని జనసేన నాయ కులు తెలియచేయగా వెంటనే స్పందించిన శ్రీ లక్ష్మీనారాయణ ఫౌండేషన్ ట్యాంకర్ ద్వారా శివారు ప్రాంత ప్రజలకు తాగునీరును సరఫరా

చేశారు. ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్ చార్జ్ పత్సమట్ల ధర్మరాజు జనసేన పార్టీ అధ్యక్షులు వాకముడి ఇంద్ర కుమార్ , ప్రధాన కార్యదర్శులు ఆడప శ్రీనాథ్ సాయి , ఉత్తరిల్లి చందు తదితరులు పాల్గొన్నారు.

16 నుండి బాస్కెట్ బాల్ టోర్నమెంట్

విశాలాంధ్ర - పాలకొల్లు : మే16 నుంచి 19 వరకు యూత్ ఆంధ్ర ప్రదేశ్ స్టేట్ మీట్ బాల బాలికల, కవురు శ్రీనివాస్ కప్ బాస్కెట్ బాల్ టోర్నమెంట్ పోటీలు నిర్వహిస్తున్నట్లు శుక్రవారం నిర్వాహకులు విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పోటీలు పాలకొల్లు మండలం ఉల్లంపర్రు మాంటిస్సోరి స్కూల్ గ్రౌండ్‌లో 16వతేదీ సాయంత్రం 4 గంటల నుంచి రాత్రి 10 గంటల వరకు జరుగుతాయన్నారు. పెద్ద సంఖ్యలో క్రీడాకారులు పాల్గొనాలని కోరారు.